# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 07-07-2025 పేజీలు : 7


**వరంగల్, జులై :** పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంజూరుచేసిన ఎలక్ట్రికల్ బస్సులు పక్కా పరుగులు పెడుతూ ప్రయాణికుల కు సేవలు అందిస్తుండగా, జిల్లాలో మాత్రం రోడ్డెక్కడం లేదు. విద్యుత్‌శాఖ అధికారులు ఆరు నెలలుగా 33/11కేవీ లైన్‌ను ఏర్పాటు చేయడంలో తాత్సారం చేస్తుండటంతో చార్జింగ్ పాయింట్లకు విద్యుత్ సౌకర్యం లేదు. దీంతో ఎలక్ట్రికల్ బస్సులు డిపోకే పరిమితమవుతున్నాయి. జిల్లాకు 79 ఎలక్ట్రికల్ బస్సుల ను మంజూరు చేయగా, ఇప్పటికే 45 బస్సులు డిపోకు చేరాయి. అవి ప్రయాణికులకు సేవలు కూడా అందిస్తున్నాయి. ఆరు నెలల క్రితమే విద్యుత్ పనులు పూర్తి కావాల్సి ఉండ గా, సకాలంలో పనులు పూర్తి చేయకపోవడం తో బస్సులు నడవడం లేదు. ఇటీవల నల్లగొం డ రీజియన్ ఆర్టీసీ అధికారులు విద్యుత్‌శాఖ అధికారులకు లేఖ కూడా రాశారు. అయితే ఆ పనులు ఎప్పటికి పూర్తవుతాయో స్పష్టమైన సమాచారం లేదు. ఇప్పటికే ఎలక్ట్రికల్ బస్సులు రోడ్లపై తిరగాల్సి ఉండగా, సబ్‌స్టేషన్ లేకపోవ డం, చార్జింగ్ పాయింట్‌కు విద్యుత్ రాకపోవడంతో ఎలక్ట్రికల్ బస్సులు నార్కట్‌పల్లి డిపోలో నే నిలిపారు. బస్సులు రన్నింగ్‌లో లేకపోవడం, ఇలాగే జాప్యం చేస్తే చార్జింగ్ లేక అవి మరమ్మతులకు గురయ్యే అవకాశం ఉంది. యాదా ద్రి జిల్లాకు సంబంధించి విద్యుత్ బస్సుల కోసం ప్రతిపాదనలు పంపగా, ఆ జిల్లాకు ఎన్ని బస్సులు కేటాయించాలనే దానిపై ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.



# నీలగిరిలో ఎలక్ట్రికల్ బస్సుల
# పరుగులు ఎన్నడో?



మున్నేరు ప్రాజెక్టు నీటిని గార్ల,బయ్యారం, డోర్నకల్ తదితర

## సమీప ప్రాంతాలకే ఇవ్వాలి

### - రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్

**బయ్యారం, జులై 6. ప్రజా జ్యోతిః**

మున్నేరు ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల ఐదున్నర దశాబ్దాల కల అని, గార్ల, బయ్యారం, డోర్నకల్, కురవి, కామేపల్లి తదితర మండలాల సాగునీటి అవసరాల కోసం డిజైన్ చేయబడ్డ ప్రాజెక్టును ఇప్పుడు నక్కల పాలైనట్లుగా ఇక్కడ ఒక్క ఎకరానికి కూడా నీళ్ళివ్వకుండా పాలేరుకు తలలించుకపోవటం అత్యంత దుర్మార్గకరమైన చర్య అని వక్తలు విమర్శించారు.

మిగతా 5లో...

## గాంధీనగర్, వైభవంగా బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు

### అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి జూలై 06ః** తొలి ఏకాదశి పర్వదినం పర్వదినాన గొల్ల కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఆదివారం గణపురం మండలం గాంధీనగర్, జరిగిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

మిగతా 60లో...



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

తొర్రూరు, జులై 6 ( ప్రజా జ్యోతి ):బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం మండలంలోని పాలకేంద్రం సెంటర్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. దళితరత్న సోమారపు ఐలయ్య అధ్యక్షత జరిపారు. ఈ సందర్భంగా దళిత రత్న గుండాల నర్సయ్య, తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతో చురుకైన పాత్ర వహించి ఉద్యమంలో పాల్గొన్నారని, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలను 30 సంవత్సరాల పైగా సేవలు చేసి ఈ దేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని అన్నారు. దళిత బహుజనుల హక్కుల కొరకు చట్టసభలలో ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమాలు చేసి హక్కులను కాపాడాలని, దళిత బహుజనుల రాజ్యాధికార దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య,టీయుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధారావత్ కిషన్ నాయక్, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు రాయిశెట్టి వెంకన్న, పోసాని సంతోష్, రాయిశెట్టి ఉపేందర్, బంధు వెంకన్న, కుంట కుమ్ము బిక్షపతి, ఈదురు రమేష్, గుండాల రంజిత్, ప్రవీణ్ కుమార్, మంద యాకమల్లు, బచ్చలి వెంకన్న, బంధు వెంకన్న, దండే నర్సయ్య, బంధు రాములు, వడ్లకొండ ఐలయ్య, బందు రాము తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు, జులై 6 ( ప్రజా జ్యోతి ):

గ్రామీణ ప్రాంతాల చిన్నారులను అందించే మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె. రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఎదురుగా పిల్లల వైద్యులు డాక్టర్ రమణారెడ్డి కోమటిరెడ్డి, డాక్టర్ హరిత రెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చక్ర పిల్లల హాస్పిటల్ ను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని చిన్నపిల్లల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ సురేష్ నాయక్, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, నాగిరెడ్డి,పాకాల వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన బోసు శివాంజలి

స్టేషన్ ఘనపూర్, జూలై 06 (ప్రజాజ్యోతి) :- బోసు సాంబశివరాజు - విజయ దంపతుల కూతురు బోసు శివాంజలి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యనది. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన శివాంజలి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంది. పేద కుటుంబంలో జన్మించిన శివాంజలి తండ్రి సాంబశివరాజు కు రెండవ కూతురు. పెద్ద కూతురు డిగ్రీ మొదటి సంవత్సరం, మూడవ కూతురు 9 వ తరగతి చదువుతున్నారు. వీరంతా ప్రభుత్వ పాఠశాలలో నే చదువు సాగించారు. ఇటీవల నిర్వహించిన పదవతరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శివాంజలి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు శివాంజలిని అభినందించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికకావడం పట్ల హెచ్ ఎం సంపత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సీటు సాధించడంలో సహకరించిన అమ్మానాన్న, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మిసరగుండ్ల సంపత్, తరగతి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఐ ఐ ఐ టి బాసర కు ఎంపికైన రాయపర్తి జెడ్పిఎస్ఎస్ పాఠశాల విద్యార్థిని మర్రి రక్షిత

### -ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి



రాయపర్తి జులై 6 ప్రజా జ్యోతి: రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మర్రి రక్షిత ట్రిపుల్ ఐటి కి ఎంపికైనట్లు జెడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయపర్తి మండల కేంద్రం నకు చెందిన మర్రి రక్షిత తండ్రి కుమారస్వామి పదవ తరగతిలో జిల్లాస్థాయిలో 600 మార్కులకు గాను 562 సాధించి జిల్లా టాపర్గా నిలిచిందన్నారు.మర్రి రక్షిత కు బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించి నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు అభినందించారు.

## సేవాతరుణి ఆధ్వర్యంలో హమాలీలకు రెయిన్ కోట్స్ పంపిణీ

తొర్రూరు, జులై 6 ( ప్రజా జ్యోతి ):

అవసరాలకు అనుగుణంగా సేవ చేయడమే లయన్స్ క్లబ్ సేవా తరుణి లక్ష్యం అని లైన్స్ క్లబ్ అధ్యక్షులు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో హమాలీలకు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆదివారం వారికి రైన్ కోట్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నార్తులకు లకు అవసరార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ సేవా తరుణి యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. హమాలీల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు నిరంతరం పనిచేయడం ద్వారానే కుటుంబాలను పోషించుకుంటూ మరియు అవసరాలకు వినియోగదారులకు వ్యాపారస్తులకు నిరంతరం ఉపయోగపడుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని వర్షాకాలంలో తడిచి ఇబ్బందులు పడకుండా పనులు ఆగకుండా ఉండేందుకు వారికి రైన్ కోట్స్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, సెక్రటరీ కూన పద్మావతి, ట్రెజరర్ వేముల మంజుల, అనుమాండ్ల మోహన్ రెడ్డి, రాజ సుకన్య, ఉమారెడ్డి హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



## గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ బందారపు రాములు గౌడ్

### -అమ్మాపురం గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానం

తొర్రూరు, జులై 6 ( ప్రజా జ్యోతి ):

తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ బందారపు రాములు గౌడ్ పోలీస్ జోనల్ మీట్ లో గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆదివారం అమ్మాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో కానిస్టేబుల్ రాములు దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి పోలీసు ఉద్యోగం సాధించి ఇప్పుడు గోల్డ్ మెడల్ సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు రానున్న రోజుల్లో మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో అమ్మాపురం గౌడ సంఘం సర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్, పెద్ద గౌడ్ గట్టు నవీన్ కుమార్ గౌడ్, సరకోళ్ల గౌడ్ మార్క ప్రకాష్ గౌడ్ మరియు గౌడ కులస్తులు మార్క మురళి గౌడ్, గట్టు రాంబాబు గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఇంటర్ గ్రూప్ సైనిక క్యాంపుకు లాల్ బహదూర్ కళాశాల స్టూడెంట్స్ ఎంపిక

వరంగల్, జులై 06 (ప్రజాజ్యోతి)::

ఇంటర్ గ్రూప్ సైనిక క్యాంపుకు లాల్ బహదూర్ కళాశాల నుండి ఇద్దరు స్టూడెంట్స్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. స్థానిక లాల్ బహదూర్ కళాశాలలో ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా కు ఇంటర్ గ్రూప్ తల సైనిక క్యాంపుకు ఇద్దరు క్యాడేట్స్ ఎంపికై ఆదివారం వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. శివాని ఆర్ ఏ, శివరాత్రి మనుష పది రోజులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఎన్సిసి డైరెక్టరేట్ స్థాయిలో జరిగే క్యాంపులో ఫైరింగ్ లో సెలెక్ట్ అయితే జాతీయ స్థాయికి వెళ్తారని ఎంతో క్రమశిక్షణతో గత వరంగల్, ఖమ్మం జిల్లాలోని నాలుగు క్యాంపులో ప్రతిభా ఆధారంగా వీరు ఎంపిక అయ్యారని తల సైనిక క్యాంపులో ప్రతిభ కనబరిస్తే జాతీయ స్థాయిలో ఎంపిక అవుతారని మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కఠోరమైన ఈ క్యాంపు ప్రతిభ ఆధారంగా మాత్రమే తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. కఠోరమైన శిక్షణ పద్ధతుల ద్వారా టి ఎస్ సి కి సెలెక్ట్ అయినందుకు ఈ అవకాశం కల్పించిన 10 వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదుర్గె కి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7 నుండి 16 వరకు ఈ క్యాంపు కొనసాగుతుందని మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రెటరీ ఎన్ .వినయ్ కుమార్, ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ హైదరాబాద్ మరియు ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ మెంబర్స్ వీరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, క్యాడేట్స్ పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు

**-డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్-ఆశయ సాధనకు కృషి చేయాలి-దళిత రత్న ఐత మల్లేష్**

**-సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్**

**రాయపర్తి ,జూలై 6, ప్రజా జ్యోతి:** భారతదేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల దగ్గర అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్విత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న భారతదేశ మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధ్యక్షులు దళితరత్న అయిత మల్లేష్, ప్రధాన కార్యదర్శి గారె శ్రీనివాస్ స్థానిక ప్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్ లు, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలు పెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో నాయకులు ఐత సంపత్ సోడవు శ్రీనివాస్, మైన మహేందర్, కిరణ్ సామెల్, రాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య**

**వర్ధన్నపేట. జూలై 06(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర పోరాటంలో బాబు జగ్జీవన్ రావు పోరాటం ఉన్నది రాజ్యాంగం రచించిన దానిలో బాబు జగ్జీవన్ రావ్ పాత్ర ఉన్నది నెహ్రూ కేంద్ర కేబినెట్లో మొట్టమొదటి దళిత కేంద్ర మంత్రిగా దళిత ఉప ప్రధానిగా దేశ సేవ చేయడమే కాకుండా దళిత సంక్షేమ కోసం పాటుబడిన పాత్ర ఉన్నది అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో తేదీ:06- 07-2025 రోజున బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు అనంతరం వారు



మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు ఒక స్వతంత్ర పోరాటంలోనే తన పాత్ర ఉన్నది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచించిన దాంట్లోనే వారి పాత్ర ఉన్నది కానీ బాబు జగ్జీవన్ రావు పాత్ర రాజ్యాంగంలోనూ స్వతంత్ర పోరాటంలోనూ రెండిట్లోనూ తన పాత్ర ఉన్నది దళిత సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసినారు ప్రజల పట్ల ఆయన సేవ మరువలేనిది మహాత్మ గాంధీ కన్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్నా వయసులో చిన్నవాడైన అన్ని రంగాలలో ప్రజల సేవ చేసి మన్ననాలు అందుకున్న ఘనుడు బాబు జగ్జీవన్ రామ్ ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల కుమారస్వామి.

# వెంకటేశ్వర పెల్లి మొహరం పండుగ ఉత్సవాలకు 5000 ఆర్థిక సహాయం

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి జులై 6 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వెంకటేశ్వర పల్లి లోమొహర్రం పండుగ ఉత్సవాల కు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి'గ్రామంలో ఆదివారంమొహర్రం పండుగ ఉత్సవాల సందర్భంగా స్థానిక ఉత్సవ కమిటీ వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఈ సహాయంను వారి కమిటీ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండి యూసఫ్,మండల పార్టీ



నాయకులు దోకుడు దేవేందర్, సంకినేని ఎల్లస్వామి, గూబ అశోక్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య,పార్టీ ముఖ్య నాయకులు యకమచారి, సామ్రాట్, పొన్నం సతీష్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో బీరన్న బోనాల లో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ సిటీ, జూలై 6 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో ఆదివారం జరిగిన బీరన్న బోనాల ఉత్సవానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నెత్తిన బోనం ఎత్తుకుని భక్తులతో కలిసి నడిచారు. అనంతరం ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజలందరూ సుఖసంతోషలతో ఉండాలని కోరుకున్నారు. ఈ బీరన్న బోనాల ఉత్సవం ఓరుగల్లు సంస్కృతి సంప్రదాయాలను



ప్రతిబింబిస్తుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్, బోరిగాం నాగరాజు, బక్కి రంజిత్, కర్ని రవీందర్, రామోజు మోహనాచారి, కొమాకుల నాగరాజు, అరె కార్తీక్, దూడ పరమేష్, బోయిని రాజు, తంగెళ్ళ శివ, ఇమ్మడిశెట్టి కిషన్ మరియు కురుమ కులస్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124 వ జయంతి వేడుకలు

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జులై 6:** మండల కేంద్రంలో భారతీయ జనత



పార్టీ మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడు తూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం దేశం కోసం పరితపించేదని దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి ముందుకు నడవాలి అనే ఆలోచన, జనసంఘ్ స్థాపించి భారతీయ జనతా పార్టీ గా అవతరించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనలకు తగ్గట్టుగా 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగం చేసినటువంటి గొప్ప మహనీయుడని దేశంలో ఒకే ప్రధాని ఉండాలని దేశభక్తుడని ఒక రాజకీయ రాజనీతిజ్ఞుడుగా ఒక విద్యావేత్తగా అనేక సంఘసంస్కరణలో పాల్గొని దేశం ఒక ముఖ చిత్రాన్ని మార్చేయా లని కలలుగన్న మహనీయుడని ఆయనను అందరు ఆదర్శంగా తీసుకోవాలని వెంకటేష్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ సాదా సదానందం రమేష్ రాయని శ్రీనివాస్ అనుపమహేష్ గుర్రపు రవి వెంకటేశ్వర్లు కలచర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జూలై 6:**మేరా యువ భారత్ వరంగల్ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ చింతలఅన్వేష్ ఆదేశాల మేరకు



ఆదివారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బాలు నాయక్ గారు మరియు అధ్యాపకు లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథి గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ చంద్రన్న గారు మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావ్ భూపాలపల్లి గారు శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు తదనంతరం వారు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆయన గొప్ప హిందూ వాదం అనే తత్వంతో అందరు సమానులే అని మంచి భావనతో ఆయన గొప్ప ప్రజల గురించి అనేక విధాలుగా ప్రయత్నాలు నిర్వహించడం జరిగింది కావున అతని జయంతి ఉత్సవాలను ఘనంగా ఈరోజు జరుపుకోవడం జరిగినది మరియు విద్యార్థులు మరియు మై భారత్ వాలంటీర్ సునావత్ రమేష్ నాయక్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. మరియు బహుమతులు గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగినది.

# పెంపుడు కుక్కలకు టీకాలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూలై 6:** లపాంతీయ పశు వైద్యశాలలో యాంటీ రేబిస్ వ్యాక్సిటీకాలను 24 పెంపుడు కుక్కలకు ఉచితంగా పంపిణీ చేశారు.పెంపుడు కుక్కల లో తప్పనిసరిగా యాంటీ రేబిస్ టీకాలను తీసుకోవాలని తద్వారా రేబీస్ నుంచి పూర్తిస్థాయిలో రక్షణను పొందవచ్చునని డాక్టర్ తెలిపారు. ప్రమాదవశాత్తు కుక్క కాటుకి గురైన వెంటనే నీటితో పది నిమిషములు డిటర్జెంట్ సబ్బుతో శుభ్రపరచి టీకాలు ఐదు డోసులు చొప్పున ఒకటవ రోజు నుండి 3వ వరోజు7వ రోజు 14వ రోజు 28వ రోజు లో టీకాల ద్వారా రక్షణ పొందవచ్చు అని అన్నారు.

# నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** తొలి ఏకాదశి పండగను పురస్కరించుకుని ఆదివారం ములుగు గట్టమ్మ దేవాలయంలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నక్క రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు రిజర్వేషన్ లు కుల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక వెనుకబాటును చూసి రిజర్వేషన్లు కల్పించాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.అదేవిధంగా రానున్న రోజుల్లో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని,పెద్దఎత్తున బిసిలను,వెనుకబడిన వర్గాలను గెలిపించడం కోసం యువత మేల్కోవాల్సిన అవసరం ఉందన్నారు. బిసిలు చైతన్య వంతులై స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులను గెలిపించుకోవాలని కోరారు. ఆయన వెంట అట్ల రాజు, తిరుపతి,రెడ్డి రఘు ముదిరాజ్,మల్రి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

**-అంబటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడుగా తాళ్లపళ్ళి రాజశేఖర్-రాపల్లికోట గ్రామ శాఖ అధ్యక్షుడుగా గురజాల బాలకృష్ణ-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని అంబటి పెల్లి రాపల్లి కోట గ్రామాలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. అంబటిపల్లి గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడుగా రాసపల్లి వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడుగా తాళ్లపల్లి చంద్రశేఖర,అదే విధంగా రాపల్లికోట గ్రామ శాఖ అధ్యక్షుడుగా గురిజాల బాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగ జరుపుకోవాలని సామాజిక న్యాయం ద్వారా ఎస్సీ లోని 59 కులాలు వర్గీకరణ ద్వారా లబ్ధి పొందుతున్నాయని సామాజిక న్యాయం సాధించుకున్న



తరుణంలో ఊరు ఊర జెండా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ, సీనియర్ నాయకులు పత్తి మల్లేష్, గురజాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యఫౌండేషన్ ద్వారా నిరుపేద బిటెక్ విద్యార్థిని కి ఆర్థిక సహాయం అందజేత

**హసన్ పర్తి, జులై-06(ప్రజాజ్యోతి):** విద్యఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ యూనివర్సిటీ, అనంతసాగర్ లో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వరంగల్ కు చెందిన నిరుపేద విద్యార్థిని కొంగల హాసిని కి కళాశాల ఫీజు నిమిత్తం అమెరికాలో ఉంటున్న కొండపల్లి దీప్తి ఆర్థిక సహకారంతో రూ.1,07,000/- (లక్షా ఏడు వేల రూపాయలు) ల చెక్ ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, ఒయాసిస్ ఆశ్రమ నిర్వాహకులు ఒద్దిరాజు ప్రకాష్ లు అందించారు. వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాధాశ్రమంలో జరిగిన సమావేశంలో బిల్ల మహేందర్ మాట్లాడుతూ పౌండేషన్ విన్నపం మేరకు హాసిని ని దత్తత తీసుకొని ప్రతి సంవత్సరం ఫీజు చెల్లిస్తూ విద్యాభివృద్ధి కోసం పాటుపడడం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా బాలికల సాధికారతకోసం నిరంతరం కృషి చేస్తున్న దీప్తి కి




ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డి, సభ్యులు వెల్దండి లీల, టి. నర్సింగరావు, వైద్యుల వాణిరాణి, కడుదుల సోమన్న, ఉదయ్, కార్తీకరాజు, కాంచనపల్లి అనిత, మహ్మద్ రఫీ, కొక్కుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్

**రాయపర్తి జూలై 6 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, టిపిసిసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండలం,సూర్య తండాకు చెందిన రమవత్ శాంతి అనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం సూర్య తండాకు చెందిన రామవత్ లక్ పతి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసినతొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు మూనావత్ బాన్సా నాయక్



డిసిసిబి మాజీ డైరెక్టర్ మునావత్ రవి,నాయకులు మునవత్ మంజ్య రామవత్ కిరణ్,రామవత్ శ్రీనివాస్,తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**హసన్ పర్తి, జులై-06(ప్రజాజ్యోతి):**హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన బండి సదానందం వ్యక్తిగత కారణాలతో ఎల్లాపూర్ గ్రామ సమీపంలోని పెరవల్లి వెంచర్ లో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో రైస్ మిల్లు డ్రైవర్ గా పనిచేస్తుండే వాడు. గత కొద్దికాలంగా అనారోగ్యం , ఆర్థికంగా ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని ప్రాథమిక సమాచారం. మృతునికి భార్య, ఒక కూతురు, కొడుకు ఉన్నారు. హసన్ పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

**-తిరుమల ప్రభాకర్ రెడ్డి.**



**బయ్యారం,జులై 6. ప్రజా జ్యోతి:**దయ,కరుణ,శాంతికి ప్రతీక మొహర్రం అని కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మొహర్రం సందర్భంగా ముస్లింలకు మొహర్రం శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ అలైహిస్సలాం బలిదానానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ మొహర్రంను ముస్లిం సోదర సోదరీమణులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మొహర్రం స్ఫూర్తిగా మానవతావాదానికి పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

# భూపాలపల్లిలో వైభవంగా బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా హాజరై బోనం ఎత్తుకొని, డోలు వాయించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**



**భూపాలపల్లిటౌన్, ప్రజా జ్యోతి జూలై 6:** తొలి ఏకాదశి పర్వదినం పర్వదినాన గొల్ల కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఆదివారం రోజున భూపాలపల్లి పట్టణంలో జరిగిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. భూపాలపల్లిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డోలు వాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీక బోనాలు అని అన్నారు. ఈ బోనాల పండుగను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను బీరన్న స్వామి చల్లంగా చూడాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బోనాలతో ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

**-తిరుమల ప్రభాకర్ రెడ్డి.**



**బయ్యారం,జులై 6. ప్రజా జ్యోతి:**దయ,కరుణ,శాంతికి ప్రతీక మొహర్రం అని కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మొహర్రం సందర్భంగా ముస్లింలకు మొహర్రం శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ అలైహిస్సలాం బలిదానానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ మొహర్రంను ముస్లిం సోదర సోదరీమణులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మొహర్రం స్ఫూర్తిగా మానవతావాదానికి పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

# మున్నేరు ప్రాజెక్టు నీటిని గార్ల,బయ్యారం, డోర్నకల్ తదితర సమీప ప్రాంతాలకే ఇవ్వాలి

## - రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్



**బయ్యారం, జులై 6. ప్రజా జ్యోతి:**
మున్నేరు ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల ఐదున్నర దశాబ్దాల కల అని, గార్ల, బయ్యారం, డోర్నకల్, కురవి, కామేపల్లి తదితర మండలాల సాగునీటి అవసరాల కోసం డిజైన్ చేయబడ్డ ప్రాజెక్టును ఇప్పుడు నక్కల పాలైనట్లుగా ఇక్కడ ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వకుండా పాలేరుకు తలలించుకపోవటం అత్యంత దుర్మార్గకరమైన చర్య అని వక్తలు విమర్శించారు.ఆదివారం బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ ప్రసంగిస్తూ ఈ ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు 1969లో ఆనాటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ప్రాజెక్టు సర్వే కోసం 1 లక్షరూపాయలు కేటాయించారని, తర్వాత 1985లో తెలుగు దేశం ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ సర్వేకోసం 10 లక్షలు కేటాయించిందని,1995లో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని, 2009లో నాటి ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం కోసం 136 కోట్లు మంజూరు చేస్తూ జీవో 1076ను విడుదల చేశారని అన్నారు.వైఎస్ఆర్ మరణంతో ఈ ప్రాజెక్టు మూలన పడిందని, కీ.శే. టంగుటూరి అంజయ్య నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరకు చంద్రగిరి, రెండేర్లగడ్డ, మున్నేరు పేర్లతో ఈ ప్రాజెక్టు కోసం జరిగిన సర్వేలు, ప్రతిపాదనలన్నీ ఈ ప్రాంత ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించినవేనని వారన్నారు.ఇప్పుడు హఠాత్తుగా మే 17, 2025న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 162.54 కోట్లు కేటాయించిందని. ఈ ప్రాజెక్టును సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింకు కెనాల్ కు అను సంధానం చేసి 10 టీఎంసీ ల నీటిని పాలేరు రిజర్వాయిర్ కు తరలించనున్నట్లు,తద్వారా అ రిజర్వాయర్ కింది వున్న 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారని అన్నారు.100 ఏండ్ల క్రితం నిర్మించబడిన పాలేరు రిజర్వాయర్ కు కృష్ణా నది జలాలు అనుసంధానం చేయబడ్డాయని,ఇప్పుడు గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీటిని పాలేరు రిజర్వాయర్ కు ఇవ్వడానికి లింక్ కెనాల్ పనులు వేగంగా జరుగు తున్నాయని, క్రిష్ణా, గోదావరి నదుల నీళ్ళు కూడా సరిపోక నూతనంగా పాకాల, బయ్యారం చెరువు అలిగేరు నీళ్ళను కూడా పాలేరుకు తీసుకపోవటానికి నిర్ణయం తీసుకోవటం దుర్మార్గమైన చర్య అని వారన్నారు.ఎలాంటి సాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత ప్రజలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్ళు యిస్తామని డీపీఆర్ కూడా పెట్టిన ప్రభుత్వం రీడిజైన్లో గార్ల, బయ్యారం మండలాలను తొలగించి సుదూర ప్రాంత్రాలకు, క్రిష్ణా నది ఆయకట్టు స్థిరీకరణకు గోదావరి జలాలను తీసుకెళుతూ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారన్నారు.ఇప్పుడు మన తలాపున ఉన్న మన నీళ్ళను కూడా క్రిష్ణ ఆయకట్టు స్థిరీకరణ కోసం తీసుకెళ్తూ మన నోట్లో మన్ను కొడుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండించాలన్నారు.మున్నేరు ప్రాజెక్టు జలాలు ఈ ప్రాంత ప్రజల సాగునీటి అవసరాలకే ఉపయోగపడాలని ఈ పాంత్రానికి అన్యాయం చేస్తూ పాలేరుకు తీసుకెళ్ళే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు.మున్నేరు ప్రాజెక్టు వీటిని గార్ల బయ్యారం, డోర్నకల్ తదితర పరివాహక ప్రాంత అవసరాలకు కేటాయించాలని,మున్నేరు జలాల రక్షణ కోసం ఐక్య పోరాటానికి ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈరెండ్ టేబుల్ సమావేశంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఎం జిల్లా నాయకులు మండా రాజన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యనారాయణ, టీడీపీ మండల నాయకులు నామా బాబురావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భీముడు నాయక్,వివిధ పార్టీల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,మోకాళ్ళ మురళీ క్రిష్ణ, గుగులోత్ సక్రు, ఎనుగుల ఐలయ్య, నంబూరి మధు తదితరులు మాట్లాడారు.అనంతరం మున్నేరు ప్రాజెక్టు జలాల రక్షణ కోసం ఐక్య వుద్యమానికి పూనుకోవాలని తీర్మానం ఆమోదించారు.

# కోరిన కోరికలు తీర్చే శ్రీ పశుపతి నాథ్ స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు

## తొలి ఏకాదశి సందర్భంగా అభిషేకాలు.

## ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి




**ఎల్కతుర్తి జూలై 6 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలో కోరిన కోరికలు తీర్చే శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం (శివాలయంలో) ఆదివారం రోజున శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాడ మాసం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజలలో గణపతి పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామి కి పంచామృత అభిషేక, బిల్వార్చన, అర్చనలు నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ నూతన విశ్వావసు నామ తెలుగు సంవత్సరముల మొదటి పండగగా తొలి ఏకాదశి గుర్తింపుగా ఉన్నదని ఏకాదశి ఉపవాసములు చేసి శివ, వైష్ణవ ఆలయాలలో దర్శనాలు చేసుకొని స్వామివార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఈ సందర్భంగా తెలియజేశారు, తదనంతరము ఆలయమునకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేసి వేదఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి సభ్యులు రాయబారపు అనంతరాములు, విజయశ్రీ, అంబాల ప్రవీణ్, ఉడుత ప్రసాద్,మమత భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గువ్వల బోడు వ్యవసాయ భూములజ,ూ రైతులకు బరోసాతో పాటు భద్రత కల్పించాలి



**వర్ధన్నపేట జూలై 06(ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట నియోజక వర్గానికి మంజూరైనటువంటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను “200 కోట్లతో” వర్ధన్నపేట నియోజక కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు స్థానిక గౌరవ శాసన సభ్యులు %ఖ.=%.నాగరాజు గారి ఆసక్తిని స్వాగతిస్తున్నాం. గువ్వల బోడు వ్యవసాయ భూములలో సమీకృత భూ వినియోగ భారీ ప్రణాళికలు శరవేగంగా అలుముకుంటున్న తంతులో రాజకీయాలకు, రాజకీయ నాయకులకు ఎటువంటి తావులేకుండా జాగ్రత్తలు వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పార్టీలకు అతీతంగా స్తానిక గౌరవ శాసన సభ్యులు %ఖ.=%.నాగరాజు గారి ఆధ్వర్యంలో అధికారులతో పాటుగా ప్రజా ప్రయోజనార్ధం అభివృద్ధికి దోహద పడుతున్న గువ్వల బోడు రైతులను బాగస్వాములను చేయాలి మనవి చేస్తున్నాం.అలాగే విలువైన భూములను కోల్పోతున్న గువ్వల బోడు రైతులకు తగు విధంగా న్యాయం చేయాలని హక్కుగా బావించి అడుగుతున్నాం.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం, జూలై 6. ప్రజాజ్యోతి:**
మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పర్యటించారు.మహాముత్తారంలో భానోతు రాజు కుమార్, మంతెన రంజిత్ లు ఇటీవల మరణించగ వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొమ్మెర నరేష్ ను మరియు అనారోగ్యంతో బాధపడుతున్న భానోతు దేవి భాయ్ ను పరామర్శించారు. దొబ్బలపాడు గ్రామంలో అజ్మీరా జయరాజ్ ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని పోలారం గ్రామంలో తాళ్ళపెల్లి పోషమల్లమ్మ, మంద సమ్మయ్య, దుర్శెట్టి మూసయ్య , దికొండ మల్లయ్య లు ఇటివల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పంగ మధుకర్ సతీమణి మమత ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పుట్ట మధుకర్ వెంట మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**హసన్ పర్తి, జులై-06(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన బండి సదానందం కడుపు నొప్పి భరించలేక మండలంలోని ఎల్లాపూర్ గ్రామ సమీపంలోని పెరవల్లి వెంచర్ లో ఊడుగు చెట్టుకు డిష్ వైరుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో రైస్ మిల్లులో డ్రైవర్ గా పనిచేస్తుండేవాడు.మృతుడుగతకొద్దికాలంగాఅనారోగ్యం,ఆర్థికంగా ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని కుమారుడు వేణుప్రసాద్ హసన్ పర్తి పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.మృతునికి భార్య, ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి చేరాలు తెలిపారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలు

**-ముఖర్జీనీ ఆదర్శంగా తీసుకొని యువత పార్టీని ముందుకు తీసుకెళ్ళాలి**

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు,జీ.కే.రాంబాబు**

**సంగెం,(గీసుగొండ),జూలై06(ప్రజాజ్యోతి):** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని యువత పార్టీని ముందుకు తీసుకెళ్ళాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు,జీ.కే.రాంబాబు అన్నారు.ఆదివారం రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలను ఎరుకల రఘునారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు హాజరై డా,శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ..శ్యామ ప్రసాద్ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు నినాదం ఒక దేశంలో రెండు ప్రధానులు రెండు రాజ్యాంగంలు,రెండు జెండాలు ఉండకూడదని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమం చేసి జనసంఘ్ పార్టీని స్థాపించారని,వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత పార్టీని ముందుకు తీసుకెళ్ళని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా




ఉపాధ్యక్షులు,ఎరుకలరఘునారెడ్డి,మాచర్లదీనదాయల్,కోశాధికారి కుచన క్రాంతి,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ,ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు,చిలువేరు రాజేందర్,అల్లి అజయ్,బొడ్డు రాకేష్,సోల్లెటి రాఘవచారి,గోదాసిఅశ్విన్‌కుమార్,మేకలలింగమూర్తి,కారంపూడి ఉమేష్,గబ్బటప్రవీణ్,గడ్డం భాస్కర్,శివరాత్రి నాగరాజు,అవునూరి లింగమూర్తి,రమేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు .

# గాంధీనగర్, వైభవంగా బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు

**అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి జూలై 06:** తొలి ఏకాదశి పర్వదినం పర్వదినాన గొల్ల కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఆదివారం గణపురం మండలం గాంధీనగర్, జరిగిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. గాంధీనగర్ గ్రామంలో ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు, కురుమలు శాలువాలు కప్పి పూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీక బోనాలు అని అన్నారు. ఈ బోనాల పండుగను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.



భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను బీరన్న స్వామి చల్లంగా చూడాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.

# 15వ డివిజన్ లో ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు.

**-ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**



**సంగెం,(గీసుగొండ),జూలై06(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట లో బిజెపి డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తాం అని నినాదాలు ఇస్తూ నివాళులు అర్పించి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ..డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాదా నేతలలో ముఖ్యుడని 1951 లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందూత్వ హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు.హిందూ మహాసభ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడైన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ను స్థాపించి భారత దేశంలో తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందరని అన్నారు.ఆయన పెట్టిన వృక్షమే ఈరోజు ప్రపంచంలో ఎక్కువ సభ్యత్వాలు కలిగిన బిజెపి పార్టీగా అవతరించిందని ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బిల్లా రమేష్,డివిజన్ నాయకులు కందుల రాజేష్ గౌడ్,గుండబోయిన రంజిత్,జెల్ల నాగరాజు,బందేల రేణుక,కొట్టే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీవాణి సంతాప సభ..

**పరకాల, జూలై 06, (ప్రజా జ్యోతి):** పరకాల మండలంలోని మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏకు శ్రీవాణి ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందగా సోమవారం పరకాలలో ఏకు శ్రీవాణి సంతాప సభ స్వర్ణ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి విచ్చేయుచున్నారు.కావున పరకాల మున్సిపాలిటీ



పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర మండలాల బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,కో ఆప్షన్లు, సొసైటీ, చైర్మన్లు, కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు.

# దేశ సమగ్రతను కాపాడిన నేత శ్యామ ప్రసాద్ ముఖర్జీ

**- బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ సిటీ, జూలై 6 (ప్రజాజ్యోతి):** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి 124వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయం నందు బిజెపి



రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రతకు తన ప్రాణాలు అర్పించిన మహనీయుడు. 'ఏక్ దేశ్, ఏక్ నిషాన్, ఏక్ విధాన్' నినాదంతో కశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని అమలు చేయడానికి ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మకంగా నిలిచిపోయింది. ఆయన త్యాగాలు ఈరోజు యువతకి ఆదర్శంగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు సిద్ధం నరేష్, కర్నే రవీందర్, మండల అధ్యక్షులు బోరిగం నాగరాజు, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కొమకుల నాగరాజు, బిజెపి నాయకులు మడిపల్లి నాగరాజు, నవీన్ బీమ్, చిమ్మని శ్రీకాంత్, బస్కుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి..!

**-బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దామెఱుప్పుల చంద్రమౌళి(సి.యం)**



**సంగెం,జూలై06(ప్రజాజ్యోతి):** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకోని ముందుకెల్లాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దామెఱుప్పుల చంద్రమౌళి(సి.యం) అన్నారు.ఆదివారంరోజునమండలంలోనిమొండ్రాయి(గొల్లపల్లి)గ్రామంలో (204)పోలింగ్ బూత్ అధ్యక్షుడు దాసరి నరేష్ ఆధ్వర్యంలో డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా అతని జన్మదినాన్ని పురస్కరించుకొని ముఖర్జీ చేసినటువంటి దేశ సేవను స్మరించుకుంటూ వారు చెప్పినటువంటి మాటలను"భారతదేశం యొక్క ఐక్యత సమగ్రత కోసం పోరాటం"ముఖర్జీ భారతదేశ విభజన తరువాత,కాశ్మీర్ భారతదేశంలో పూర్తి స్థాయి భాగంగా ఉండాలని గట్టిగా వాదించాడు.అతను"ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన ఔర్ దో నిషాన్ నహీ చలేంగే") అని నినాదం ఇచ్చాడని...తెలియజేస్తూ అద్భుతంగా అతని జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి కుమారస్వామి,మండల కార్యవర్గ సభ్యులు కాసాని దూదయ్య,కాసాని కట్టయ్య,బొల్ల బిక్షపతి,గ్రామ పెద్దలు సిరబోయిన సాయిలు,బిజేవైఎం నాయకులు చెవ్వ వినయ్,వేల్పుల నవీన్,దాసరి అఖిల్,బొల్ల రోహిత్,దాసరి విగ్నేష్,కాసాని పవన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళ లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**గణపురం ప్రజాజ్యోతి జూలై 06:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఉదయం



గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా ఏడాది లో తొలి పండుగ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ఆల్ ఇండియా కిసాన్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాన్యపు బుజెంధర్**



**పాలకుర్తి జూలై 06/ ప్రజా జ్యోతి/**
దేశంలో కార్మికుల శ్రమను కొల్లగొట్టుకునేందుకు కార్మిక చట్టాలు అటాంకంగా ఉన్నాయని లేబర్ కోడ్లను రూపొందించుకొని అక్రమంగా వాటి అమలుకు పూనుకుందని జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విజేందర్ మాట్లాడు తూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మిక వర్కర్లను రెగ్యులర్ చేయాలన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్వామినాథన్ సిఫార్స్ ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు.మహిళల రక్షణ చట్టాలను కఠినంగా అమలుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, జాతీయ ఆస్తుల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలన్నారు. దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనిసభను జయప్రదం చేయాలన్నారు.

# నిజమైన దేశభక్తుడు డా శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్**



**పాలకుర్తి జూలై 06/ ప్రజా జ్యోతి /**
డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మారం రవికుమార్ మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు, వారి త్యాగాలు ఆదర్శాలు మనకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు.ఒకే దేశం -ఒకే రాజ్యాంగం అని దార్శనికత భారతదేశ ఐక్యత సమగ్రతకు పునాది వేసింది బిజెపి కుటుంబం తరపున వారి నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, సీనియర్ నాయకులు బచ్చు శ్రీనివాస్, శంకర్ నాయక్, కరుణాకర్, శివ, శ్రీనివాస్ చేతన్ దేవసి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**..- పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**



**బయ్యారం, జులై 6. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఈ ప్రాంత ప్రజలకు, రైతంగానికి అన్యాయం జరిగింది 2014 నుండి 2024 వరకు బయ్యారం పెద్ద చెరువు, స్టీల్ ఫ్యాక్టరీ కోసం పార్టీ మారుతున్నాని ప్రజలను బురిడీ కొట్టించిన చరిత్ర నీది.నువ్వు కాంగ్రెస్ పార్టీలో గెలిచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన బయ్యారం మండల చెరువు అభివృద్ధికి నోచుకోలేదు.నీ వల్ల బయ్యారం మండలానికి ఒరిగిందేమీ లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే హరిప్రియ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబర్దార్.మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వార్నింగ్.గత రెండు రోజుల క్రితం బయ్యారం మండల కేంద్రంలో మాజీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే హరిప్రియ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన తప్పుడు ఆరోపణలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఘాటుగా స్పందిస్తూ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఇల్లందు నియోజకవర్గంలో బయ్యారం మండల ప్రజలకు, రైతంగానికి అన్యాయం జరిగింది 2014 నుండి 2024 వరకు అని, 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్సార్ బయ్యారం చెరువు అభివృద్ధికి 11 కోట్ల రూపాయలను మంజూరు చేయించి చెరువు తెగితే కట్టను పునర్నిర్మాణం ఇతర అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. నువ్వు కాంగ్రెస్ పార్టీలో గెలిచి బయ్యారం పెద్ద చెరువు కోసం, స్టీల్ ఫ్యాక్టరీ కోసం నేను పార్టీ మారుతున్న స్టీల్ ఫ్యాక్టరీ మంజూరు చేపిస్తానని ఈ ప్రాంత ప్రజలను, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని మభ్యపెట్టి బురిడీ కొట్టించిన చరిత్ర నీదని, పార్టీలో చేరిన తర్వాత బయ్యారం పెద్ద చెరువును ఐరన్ ఫ్యాక్టరీని పట్టించుకున్న దాఖలాలు లేవని, నీవల్లే బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి చెందలేదని, నీవల్ల బయ్యారం చెరువుకు, రైతంగానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు. వారం రోజులు తిరగకముందే నువ్వు అధికార పార్టీలోకి పోయి బయ్యారానికి స్టీల్ ఫ్యాక్టరీ మంజూరు చేపిస్తా, పెద్ద చెరువుకు రెండు పంటలు పండే విధంగా నీళ్లు తెప్పిస్తా అని చెప్పి నయా పైసా మంజూరు చేపించలేని పరిస్థితి నీది పైగా అవాకులు చవాకులు పేలుస్తున్నావు ఇది మంచి పద్ధతి కాదు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని. కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి తప్పుడు వ్యాఖ్యలు చేస్తే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదు ఖబర్దార్... ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, కొత్తగూడెం జిల్లా యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, మహిళా మండల అధ్యక్షురాలు తగిరె నిర్మల రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల శ్రీను, గూగులోత్ మంగీలాల్, చెరుకుపల్లి నరసయ్య, వెంకటేశ్వర్లు, పోతుగంటి సుమన్, తొట్టి కృష్ణ, రాందాస్, సతీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు..

# నిత్యవసర వస్తువులుఅందజేత



**రఘునాథపల్లి, జులై 6( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలం లోని మండేలగూడెం గ్రామంకు చెందిన పిట్టల నరేందర్ ఇటీవల మృతి చెందడం జరిగింది. ఆకుటుంబానికి నేను ఉన్నాను అంటూ తన వంతు సహాయంగా సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు మృతి చెందిన పిట్టల నరేందర్ కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, కుటుంబ సభ్యులకు చీర, పిల్లలకు దుస్తులు. బ్లాంకెట్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నాల నాగరాజుకు నరేందర్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియ జేశారు. గ్రామంలో సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు.

# 20వ, 6వ వార్డులలో కాంగ్రెస్ సమావేశాలు

**ముఖ్యఅతిథిగా సోదా రామకృష్ణ**



**పరకాల, జులై 06, (ప్రజా జ్యోతి):** ఈనెల 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొని తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో గ్రామ, పట్టణాలలోని వార్డులలో ప్రతి ఆదివారం అవార్డులను తప్పనిసరిగా వార్డు మీటింగ్ లు నిర్వహించాలని చెప్పగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు 20 వ వార్డు మెరుగు శ్రీనివాస్ అధ్యక్షతన, 6 వ వార్డు పబ్బ శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి వార్డు మీటింగులు ఏర్పాటు చేయగా 20వ వార్డు, 6వ వార్డ్ లకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వార్డుల్లోని అందరిని కలుపుకొని పోయి వార్డు సమస్యలు తీర్చుకోవాలని అలాగే సామాజిక న్యాయాన్ని జనంలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు భాగస్వాములై కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు, వార్డు సమన్వయ కమిటీ సభ్యులు పబ్బ శ్రీనివాస్, పల్లె బోయిన నరేష్, సాదు రఘువీరు, బొచ్చు శ్రీను, బొచ్చు సాల్మన్, సునీల్, సాదు సుచిత్ర, అమరగంటి పద్మ, గండి శ్రీధర్, గువ్వ సదానందం, పైరవైన నాగరాజ్, తుమ్మల రవి, తుమ్మల కుమారస్వామి, గువ్వ జగదీష్, గువ్వ తిరుపతి, లక్క వీరన్న, అయ్యప్ప, చిరంజీవి, రాజు, శివరాజు, తిరుపతి, రఘు, కన్నయ్య, శంకర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



**బయ్యారం,జులై 6. ప్రజా జ్యోతి:**స్వాతంత్ర్య సమరయోధులు,దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.దళితులు,వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధన కోసం పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.